***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 22 సెప్టెంబర్, 2020.**

## వ్యవసాయ బిల్లులపై ఈనెల 25న జరిగే నిరసనకు 10 వామపక్షాల మద్దతు

రైతాంగానికి, వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ బిల్లులను పార్లమెంటులో బిజెపి అప్రజాస్వామికంగా ఆమోదింపజేసుకోవడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అలాగే ఈ బిల్లులపై ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న 8 మంది రాజ్యసభ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కి బిల్లులు ఆమోదింపజేసుకోవడం బిజెపి నిరంకుశత్వానికి నిదర్శనం.

మూడు వ్యవసాయ చట్టాలు దేశ వ్యవసాయ రంగాన్ని రైతులను నాశనం చేస్తాయి. వ్యవసాయ రంగాన్ని అగ్రి బిజినెస్ కార్పొరేట్లకు ధారాదత్తం చేసేందుకే ఇవి ఉపయోగపడతాయి. రైతులకు కనీస మద్దతుధర రద్దవుతుంది. ఆహార అక్రమ నిల్వలు భారీగా పెరిగి కృత్రిమ ఆహార కొరత, ధరల అనూహ్య పెరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా ప్రజల ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడుతుంది. కావున ఈ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని 10 వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

తెలంగాణా రాష్ట్రసమితి (టిఆర్ఎస్)తో సహా వివిధ పార్టీలు లోక్‌సభ, రాజ్యసభలోని ఈ బిల్లులను వ్యతిరేకించినా మన రాష్ట్రానికి చెందిన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఈ బిల్లులను సమర్థించడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఇలా సమర్థించడం రైతాంగానికి నష్టం కలిగించే బిజెపి చర్యలకు వంతపాడటమే.

మూడు వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాపితంగా ఈనెల 25న 200లకు పైగా రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలకు వామపక్షాలు పూర్తి మద్దతునిస్తున్నాయి. ఈ పిలుపును జయప్రదం చేయాల్సిందిగా ప్రజలకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| (కె.రామకృష్ణ) | (పెనుమల్లి మధు) | సం/- (వై.సాంబశివరావు) |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| (జాస్తి కిషోర్‌బాబు) | (కాటం నాగభూషణం) | సం/- (బి.బంగార్‌రావ్) |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/- (చిట్టిపాటి వెంకటేశ్వర్లు) | (బి.ఎస్. అమర్‌నాథ్) | (పి.వి.సుందరరామరాజు) | (జానకి రాములు) |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |